**Conclusion:**The World's second largest populated India next to China is surviving but for the enrichment of mighty rivers in North and southern rivers with opposite contrast of Jiva nadulu in North and Peninsular rivers in South covering geography of entire country across breadth and width. Realising the importance, benefits rendered by these rivers, the people pray utmost respect the rivers and pray them day in and day out part celebrating Pushkarams, Khumbhamelas out of Hinduvatha. Let all be proud and Happy of our Riverine Country India in long way sustain for food, water and Power.

## ISN Raju Awarded Doctorate

**Dr.** I. Satyanarayana Raju, Joint Secretary, KSS-AP and Former Chief Engineer, I&CAD dept. Central Designs Organization, Govt. of A P, Council member of Civil Engineering Division of IEI , and present Chairman, IEI, A P State Centre has successfully completed PhD viva voce conducted by JNT University Hyderabad on 10th April and awarded DOCTOR OF PHILOSOPHY. The research study was carried during 2008-13



related to 'Competency Mapping of Irrigation Dept. of Andhra Pradesh'. The corporate member got academic passion and did PG in Structural Engg, Bachelor of Law, MBA; MPhil, and PG Diploma in Alternate Dispute Resolution (ADR) from NALSAR. He was the Fourth Doctorate among the Chairmen of IEI AP State Centre in it's journey of platinum jubilee. The members of KSS, FKSS extend heartiest congratulations for his achievement at the age of senior citizen.

## MORAL



D.V. Raju

**We are all human being first and then religion comes next. How many fanatics will understand this?**

In an ancient temple, a number of pigeons lived happily on roof top. When the renovation of the temple began for the annual temple feast, the pigeons relocated themselves to a Church nearby.

The existing pigeons in the Church accommodated the new comers very well. Christmas was nearing and the Church was given a facelift. All the pigeons had to move out and look for another place. They were fortunate to find a place in a Mosque nearby.

The pigeons in the Mosque welcomed them happily. It was Ramadan time and the Mosque was repainted. All the pigeons now came to the same ancient temple.

One day the pigeons on top found some communal clashes below in a market square. The baby pigeon asked the mother pigeon "Who are these people".

The mother replied; they are "Human beings". The baby asked, "But why are they fighting with each other".

The mother said "These human beings going to temple are called 'Hindus' and the people going to Church are called 'Christians' and the people going to Mosque are called 'Muslims'. The Baby pigeon asked, "Why is it so? Look, when we were in the Temple we were called Pigeons, when we were in the church we were called Pigeons and when we were in the Mosque, we were called Pigeons. Similarly they should be called just 'Human beings' wherever they go". The mother Pigeon said, 'You and me and our Pigeon friends have experienced God and that's why we are living here in a highly elevated place peacefully. These people are yet to experience God. Hence they are living below us and fighting and killing each other". ◆

## A HOMAGE TO FRIEND, PHILOSOPHER AND GUIDE

People of Andhra Pradesh coastal districts particularly East and West Godavari felt orphaned with the sudden demise of Sri. G. Narasimha Raju, Retd., Superintendent Engineer. He breathed his last on April 5, 2015. It is felt this is a big blow and irreparable loss to the south coast of Andhra Pradesh. Born on July 1, 1930, he started his career as Junior Engineer and elevated to the possession of Superintendent Engineer. He made significant and outstanding contribution in constructing the prominent dams, projects, barrages, bridges etc and won the laurels of higher officials concerned. After retirement, he decided himself to render voluntary service for the upliftment of the Society. He was an eminent engineer, philanthropist, humanist, educationist, socialist, administrator, scholar, penetrating thinker and silver tongued orator. Keeping in view his yeoman services he was honoured by premier Non-Government organizations as well as prestigious Educational Institutions. He was the architect of Alluri Sitarama Raju cultural center complex, kshatriya hostel building (new Subbaraju Bhavan) and Mokshadhamam in Bhimavaram. He held different positions as President, Alluri Sitarama Raju cultural centre, Chairman, Kshatriya Hostel Management Committee, Advisor, citizens forum, Consumer protection council, Retined College Teachers' association and Mahatma Gandhi Memorial Trust. He never compromised his values and ethics and thus he became a brave knight and fought for human rights, civil liberties and consumer rights. He evinced keen interest in value based education. His wisdom and knowledge helped the D N R College, V S K College etc. to become great learning centers. He established a Trust with a basic mission to motivate and encourage meritorious students by presenting awards and rewards worth of approximately one lakh every year and this task lead best results in producing quality human resources. He used to suggest people nine mantras, Character, Courage, Discipline, Hard work, Honesty, Humility, Optimatic approach, Self Confidence and Self less service (Nishkama Karma) to excel in the chosen field. He was a man of simplicity, high thinking, honesty and integrity who never hankered after fame or position. His sudden demise leaves a void forever. Let us all pray to almighty to give peace to his soul and also lend strength and fortitude not only to the members of bereaved family but also members of the different organizations to bear this irreparable loss and pledge to continue in the path paved by him with purity, perseverance and patience. FKSS, KSS, VSK (Degree & PG) College, Bhimavaram, Kshatriya Seva Samithis and several community organizations expressed shock and grief over the sudden demise of G. N. Raju. They condoled his death and paid rich tributes to the departed soul. ◆





You may find the worst enemy or best friend in yourself.

# How to Face an Interview – Tips and Techniques

You may have several interviews that will be a learning experience for you. Job interviews are interesting experiences. The more interviews you make, the more it may help keep you calm and prepare yourself effectively.

Thought of in this way, you can look forward to the interview, and accept it as a growth experience. If it results in a job offer, wonderful. But if not, there is still some gain. One should consider that a job interview is just like doing many other things in life – Though the time, place and concept differ, the basic premise of the interview is the same – The lessons learned become part of your education, and can benefit your personal growth.

The following guidelines can help limit the confusion associated with interviews.

One of the first questions that many applicants cannot answer is: What do you know about this company and the position for which you are applying? The best way to answer this question is to actually do some research on the said company.

This not only prepares you for the interview, but it also helps you come across as intelligent, well experienced and knowledgeable with reference to your profession. In the research process, it is possible that you actually may come across some information that might cause YOU to re-think your desire to join the company. Research will definitely help you have a more successful interview.

Contemplate this question before the interview, because this is a basic, important idea – Why are you a good fit for the job? This question may be asked directly during the interview. Make sure you read the job description carefully and can list a few reasons – three or four should do the job.

When asked, give a brief run-through idea of your understanding of the job, your areas of expertise, knowledge and skills gained and how they are utilized in the job and in this corporate environment. This will give the interviewer a basic idea of your understanding of the profession as well as the job profile, combined with information about the key responsibilities of the said job.

No interview is over without cross questioning.

In fact, the process of your asking any questions about the company only further prove how experienced you are in your line of profession. Also, it is important that you ask questions, because this is one of the best opportunities you will ever have to find out information about the company.

Ask about the past, present and future of the company and your position; include as much detail as possible. Your questions will prove your interest and will demonstrate that you are a serious applicant. The responses will provide information allowing you to surmise the future prospects of the company, and therefore, yourself.

Whether you are looking for your first job or your seventh, and regardless of your initial impression of the job opportunity, prepare thoroughly. A proper, serious preparation, combined with good interview techniques will ensure that the interviewer will regard you not only as a strong candidate but also as an intelligent performer.

These are the general/normal/common questions the candidates face during interviews:

- Tell me about yourself.
- Why should I hire you?
- What are your strengths and weaknesses?
- Why do you want to work at our company?
- What is the difference between confidence and over confidence?
- What is the difference between hard work and smart work?
- How do you feel about working nights and weekends?
- Can you work under pressure?
- Are you willing to relocate or travel?
- What are your goals?
- What motivates you to do good job?
- What makes you angry?
- Give me an example of your creativity.
- How long would you expect to work for us if hired?
- Are not you overqualified for this position?
- Describe your ideal company, location and job.
- What are your career options right now?
- Explain how would be an asset to this organization?
- What are your outside interests?
- Would you lie for the company?
- Who has inspired you in your life and why?
- What was the toughest decision you ever had to make?
- Have you considered starting your own business?
- How do you define success and how do you measure up to your own definition?
- If you won $10 million lottery, would you still work?
- Tell me something about our company.
- How much salary do you expect?
- Where do you see yourself five years from now? ◆

## విశ్వవేదిక

(4 వ పేజీ తరువాయి)



నిలబెట్టటమే తమ బాధ్యత అని అన్నారు. గ్రామీణ భారతం నేపథ్యం నుంచి తరిలి వచ్చే యువతీ యువకులకు సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ గలిపి వారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించటం ఈ భవన సముదాయం నిర్మించడంలో ఉద్దేశ్యమని ఆయన వివరించారు. భవన నిర్మాణం నిర్విఘ్నంగా సాగేందుకు ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం సామాజిక వర్గం ఎదుట వున్న తక్షణ కర్తవ్యం అని పేర్కొంటూ స్థోమత కలిగిన వారందరూ ఉదారంగా వ్యవహరించి విరాళాలు అందించి ఈ మహత్కార్యాన్ని విజయవంతం చేయాలని అభ్యర్థించారు. గవర్నర్ ప్రొఫెసర్ కప్తాన్ సింగ్ సోలంకి ప్రసంగిస్తూ దేశ రాజధానిలో క్షత్రియ/రాజ్‌పుట్ వర్గాలకు ఒక కేంద్రీకృత కార్యాలయం వసతి భవనం ఏర్పడటం ఈ సామాజిక వర్గానికి గర్వకారణం అన్నారు. కులాలు, వర్గాలు సమజంలోని భాగాలేనని అందరూ సంతోషంగా ఆర్థిక పరిపుష్టితో ఉన్నప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ భవన సముదాయానికి 10లక్షల రూపాయల విరాళాన్ని గర్నర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖత్తర్ ఒక నెల జీతాన్ని, మాజీ ముఖ్యమంత్రి శ్రీ భూపీందర్ సింగ్ హూడా లక్ష రూపాయలను ఈ భవన సముదాయానికి విరాళాలుగా ప్రకటించారు. దేశ విదేశాలలో ఉన్న క్షత్రియ సామాజిక వర్గీయులందరు ఈ బృహత్కార్యాన్ని విజయవంతం చేయాలని వారు అభ్యర్థించారు. ◆



## పోటీ పరీక్షల్లో విజయానికి

(6 వ పేజీ తరువాయి)

వ్యవహరించాలి. పోటీ పరీక్షలో నెగ్గిన తరువాత ఆ బంధువులు, స్నేహితులు వెతుక్కుంటూ వచ్చి అభినందిస్తారు. కనుక ఇపుడు మీ విలువైన సమయాన్ని వృధా చేయకండి. అనుకున్న గమ్యాన్ని చేరడానికి ఉపయోగపడే పనులను పనికిరాని పనులకు సమయాన్ని వెచ్చిస్తే మనకు ఉపయోగపడే, పనికి వచ్చే పనులను అశ్రద్ధ చేసినట్లే అవుతుంది. 20% విలువైన ముఖ్యమైన పనుల మీద శ్రద్ధ పెడితే మంచి ఫలితాలొచ్చి జీవితంలో వృద్ధిలోకెళ్తాం. అలాగే మరొక చ్చని సందేశాన్ని చూద్దాం.

4. సమయాన్ని నిర్వహించడానికి కొన్ని నిర్ణయాలు తీసుకున్న తరువాత, ఆ నిర్ణయాన్ని గౌరవించి తీరాలి. "నేనొకసారి నిర్ణయం తీసుకున్నాక, నా మాట నేనే వినను" అనే సినిమా డౌలాగు లాగ నిర్ణయాలకు కట్టుబడి, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే నిర్ణీత సమయంలో పనులు పూర్తవుతాయి.

5. స్టడీ మెటీరియల్ సంపాదించడం ఎంతో అవసరం. వీటిని సరియైన ఫైల్స్‌లో పద్ధతిగా పెట్టుకుంటే ఆ పేపర్ల కోసం వెతికే సమయం వృధాకాదు. ప్రణాళిక ప్రకారం పద్ధతిగా పనులను చేస్తే పోటీ పరీక్షల్లో ప్రతిభకు పట్టం లభిస్తుంది. ఈ విషయంలో ఆరు సూత్రాలు ఉటంకించారు.

6. సమయం విలువ తెలియని కొంతమంది స్నేహితులు మీకు తటస్థపడవచ్చు. వారికి దూరంగా ఉండాలి. మీ ఎదుగుదలకు వ్యతిరేకంగా వుండేవాళ్ళు పనికట్టుకుని మీ సమయాన్ని వృధా చేయటానికి ప్రయత్నిస్తారు. వారి విషయంలో జాగ్రత్తగా వుండటం మంచిది.

7. మీ సలహాలు, సంప్రదింపులు ఎక్కడ అవసరమో అక్కడే మీ సమయాన్ని వినియోగించండి. అనవసరమైన చోట తల దూర్చితే సమయం వృధా కావడమే కాకుండా వ్యక్తిత్వం మీద కూడా ప్రభావం పడుతుంది.

8. ప్రతీ విషయంలోనూ 100% పరిపూర్ణత కోసం ఎదురు చూస్తూ వాయిదా వేస్తే అదొక వ్యాధి అవుతుంది. దాని విశ్లేషణ పక్షపాతం అంటారు.

9. గతాన్ని తల్చుకుంటూ భవిష్యత్తును పాడుచేసుకోకూడదు. గతనాన్ని ఎవ్వరూ మార్చలేరు. ప్రస్తుతం ఈ వర్తమానం మీ పోటీ పరీక్షలకు చాలా ముఖ్యం. చక్కటి భవిష్యత్తుకు వర్తమానం ఒక పునాది. అందుకని వర్తమానంలో సమయాన్ని పదిలంగా వాడుకోవాలి.

10. పోటీ పరీక్షలే మనకు ప్రధానం కనుక మనం చేసే ప్రతీ పని మన పరీక్షలకు సంబంధించినదిగా వుండాలి. మీరు చాలా ఇష్టమైన వారితో మాట్లాడుతున్నారనుకుందాం. ఆ సమయంలో వేరే వాళ్ళు మిమ్మల్ని పలకరిస్తే, కబుర్లలోకి దింపితే మీకు ఇష్టం వుండదు. ఇబ్బందిగా భావిస్తారు. కూడా. ఇదే దృక్పథం పోటీ పరీక్షల విషయంలో కూడా ఉండాలి. మన లక్ష్యంపై దృష్టి పెట్టి సమయాన్ని విలువైనదిగా గుర్తించి వినియోగించుకోవాలి. ◆

*అలవాటు మానవ స్వభావాన్ని నియంత్రించే చట్టం.*

# పోటీ ప్రపంచంలో నిలబడేదెలా?

ఇది పోటీ ప్రపంచమే కాదు. అవకాశాల సమాహారం కూడా. అందుకున్న వాడికి అందుకున్నంత. సరైన ఆలోచన వుండాలే గాని ఈ జగతిలో ప్రతిదీ అవకాశాల తుట్టెలాంటిదే. దాన్ని కదిలించగల సామర్థ్యం ఉంటే కెరీర్ పంట పండినట్టే. కష్టేఫలి అన్నది నానుడి. అర్ధయత్నంగా ఏదీ చేయకూడదు. పిండికొద్దీ రొట్టె అన్నట్లు మన ప్రయత్నాన్ని బట్టీ ఫలితం ఉంటుంది. ఆత్మ విశ్వాసమే పెట్టుబడిగా అందలాలు ఎక్కించే ఆలోచనలతో ముందుకు వెళ్ళడానికి యువత సమాయత్తం కావాలి. అందుకు అంకిత భావమే ఆయువు పట్టుకావాలి.

మన గురించి ఎవరేమనుకుంటున్నారో అన్నది ముఖ్యం కాదు. మనది మనం తెలుసుకోవడం ముఖ్యం. మన శక్తి ఏమిటో మన బలహీనత ఏమిటో తెలుసుకోవడం అన్నది కొత్త సవాళ్ళను ఎదుర్కొనడానికి బలమైన ఆయుధం అవుతుంది. ఆత్మ స్థయిర్యం, ఆత్మ విశ్వాసం, ఆత్మ బలం ఈ మూడూ కూడా మనలను మనం ఎంతగా తెలుసుకున్నామన్న దానిపైనే ఆధారపడి ఉంటాయి. నేటి ప్రపంచం సవాళ్ళమయం. పట్టా తీసుకుని బయట అడుగుపెడితే కలలోకూడా ఊహించని పోటీ అన్ని రంగాల్లోనూ ఎదురవుతుంది. మనకు ఎంత సామర్థ్యం ఉన్నా సవాళ్ళను తట్టుకునే శక్తి ఉన్నా కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్లగలిగే ఆలోచనాత్మకత ఉన్నా. ఆత్మ విశ్వాసం లోపిస్తే అవన్నీ దిగదుడుపే!

అందుకే పోటీ ప్రపంచంలో రాణించడానికి ముందుగా కావల్సింది ఏమిటో తెలుసుకోవాలి. ఈ ప్రపంచంలో ఎవరికి వారే ప్రత్యేకం. ఈ ప్రత్యేకత ఏమిటో గుర్తించగలిగితే ఎంచుకున్న రంగంలో అద్వితీయంగా రాణించవచ్చు. ముఖ్యంగా వ్యక్తిత్వం. ఏ వ్యక్తినైనా ఉన్నతుడిని చేస్తుంది. ఆ వ్యక్తిత్వాన్ని ఎంతగా కాపాడుకోగలిగితే అంతగానూ అవకాశాలకు కొదవుండదు. ఏ అంశాన్నయినా ప్రతికూల దృష్టితో కాకుండా సానుకూల దృక్పథంతో పరిశీలించడం అన్నది సగం సమస్యలను అధిగమించడమే అవుతుంది. సర్వత్రా అలముకున్న సంక్లిష్టతా వలయంలో చిక్కుకున్న యువతకు దాని నుంచి బయటపడడం అన్నది కష్టమైనా అసాధ్యం మాత్రం కాదు. వ్యక్తిత్వాన్ని ఇనుమడింప చేసుకుంటూ మారుతున్న కాలానికి అనుగణంగా సామర్థ్యాన్ని పెంపొందించుకుంటేనే వర్తమానం మన గుప్పెట్లోకి ఎక్కుతుంది. ఈ వాస్తవాన్ని విస్మరించకుండా సవాళ్లు ఎదురైనా ఎంచుకున్న మార్గాన్ని విడనాడకుండా ముందుకు వెళ్లడంలోనే విజయం ఆధారపడి ఉంటుంది. ఇందుకు ప్రధానంగా కావల్సిన లక్షణాలను పుణికిపుచ్చుకోవాలి. ఈ ప్రపంచంలో ఎలాంటి ఆధారం లేకుండా అందలాలు ఎక్కినవారు ఉన్నారు. అన్నీ ఉన్నా అథంపాతాళానికి దిగజారిన వారూ ఉన్నారు. విజయానికి, అపజయానికి మధ్య ఉన్న ఏకైక తేడా ఆత్మ విశ్వాసమే. ఇది కొరవడితే బళ్లు ఓడలవుతాయి. ఓడలు బళ్లవుతాయి.

**1. నేను ఏమి చేయగలను?:** లక్ష్యాన్ని ఎంచుకునే ముందు అందుకుతగ్గ ప్రతిభ మనకు ఉందా లేదా అన్నది నిర్ధారించుకోవాలి. లక్ష్యాన్ని రూపొందించుకోవడం ఎంత ముఖ్యమో దాన్ని సాధించేందుకు అనువైన మార్గాలను ఎంచుకోవడం అంతే ముఖ్యం. ఎంచుకున్న మార్గం గమ్యాన్ని చేర్చలేనిదైతే ఆ మార్గంలో ఎంత ముందుకు వెళ్లినా వృధా. ఈ నిజాన్ని తెలుసుకోగలిగితేనే ఎంచుకున్న లక్ష్యాలకు దిశగా దారులు వేసుకోగలుగుతాం.

**2. నేను ఎందుకు వెనకబడుతున్నాను?:** ఈ ప్రపంచంలో ఎవరికి వారే ప్రత్యేకమైనప్పుడు ఒకరి సామర్థ్యం మరొకరికి లేనప్పుడు కెరీర్‌లోనైనా మరో వృత్తిలోనైనా వెనకబడిపోయే అవకాశం ఉంది. ఒక వేళ ఇది జరిగితే తప్పంతా ఆయా వ్యక్తుల ఆలోచనల్లోనే ఉందని గ్రహించాలి. ఎందుకంటే ఆలోచనల్లో స్పష్టత లక్ష్యాల నిర్దేశనలో వాస్తవికత ఉన్నప్పుడే కొంతకాకపోతే కొంతయినా ముందుకు వెళ్లగలుగుతాం. ఈ రెండూ కొరవడినప్పుడు లక్ష్యాల బాటలో మందగమన అవుతుంది.

**3. చూసి నేర్చుకోవాలి:** ప్రపంచంలో ఎవరూ కూడా పుట్టుకతోనే సర్వసమర్థులు కాదు. ఏక లవ్య శిశ్యులు అతి అరుదుగానే ఉంటారు. ఆచరణ, అనుకరణ ప్రాతిపదికగా సొంత బాట నిర్మించుకోగలిగితే ఆయా రంగంలో రాణించిన వ్యక్తుల నడవడికను గురించి, ఆలోచనల గురించి ఆకళింపు చేసుకోగలిగితే అవి మనకు ప్రేరణగానే కాకుండా ముందుకు దూసుకుపోవడానికి ఉత్ప్రేరణగా మారతాయి.

**4. అన్నీ సమస్యలు సవాళ్లే దారేది?:** నేటి యువత అత్యంత సంక్లిష్టమైన దారీతెన్నూలేని విధంగా మారడానికి ప్రధాన కారణం మారుతున్న పరిస్థితులను బట్టి సామర్థ్యాన్ని పదునుపెట్టకపోవడమే. ప్రతి వైఫల్యాన్ని జీవిత వైఫల్యంగా భావించడమే. జయాపజయాలు అన్నది రాత్రి పగలు. వెలుగు నీడ అన్నంత సహజం. ఇది వాస్తవమైనప్పుడు సవాళ్లు ఎదురైనా డీలా పడిపోవల్సిన అవసరం లేదు. కొత్త వెలుగుల కోసం సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లగలగాలి. అందుకు కావల్సిన పెట్టుబడి ఆత్మ విశ్వాసమే.

మిగిలిన జీవరాశుల కంటే మానవులకు బాల్యదశ ఎక్కువ పరిణితి చెంది స్వతంత్రంగా వ్యవహరించటానికి చాలా కాలం పడ్తుంది. ఈ దశలో అనేక పరస్పర విరుద్ధమయిన అంశాలు ఆలోచనలను ప్రభావితం చేస్తాయి. స్పష్టత లోపిస్తుంది. సూటిగా ఆలోచించే నేర్పును సంతరించుకోరు. ప్రతి సమస్యకు అనేక ప్రత్యామ్నాయ పరిష్కారాలు ఉండటం మూలంగా, వ్యూహాలను రూపొందించుకునేటప్పుడు పూర్వానుభవాలు జ్ఞప్తికి వస్తాయి. తమ అనుభవంలోకి వచ్చిన వ్యక్తుల ప్రవర్తనను అనుకరించటానికి అలవాటు పడతారు. ఆ దశలో పోటీ మన స్తత్వాన్ని సంతరించుకొంటారు. పర్యవసానంగా విజయానికి, పోటీ పర్యా పదంగా కనిపిస్తుంది. కార్యకారణ సంబంధాలను హేతు బద్ధంగా తెలుసుకోగల్గినప్పటికీ, అసంకల్పిత ప్రేరణలు నిర్హేతుక ప్రవర్తనను బహిర్గతం చేస్తాయి. స్ఫురణలో మెదిలే అనేక ఆలోచనలకు మూల కారణాలు స్పష్టంగా కనిపించవు. కాని అనేక అలవాట్లు సహేతుకతను ఓడించి ఆవేశానికి ప్రోత్సాహాన్నిస్తాయి. ముఖ్యంగా బద్ధకం, కోపం, భయం, ద్వేషం వంటి ఆవేశాలు అలవాటుగా స్థిరపడిపోయి సమస్యలను సమయస్ఫూర్తితో, సమయ బద్ధంగా పరిష్కరించుకోనివ్వవు. వ్యక్తిత్వ లోపాలను సమర్థించటానికి ప్రోత్సాహాన్ని అందిస్తాయి. అట్లాగే పోటీ మనస్తత్వాన్ని పెంపొందించి, విజయాలను ఆనందించనివ్వవు. ఇట్టి పరిస్థితి సమస్య అని చాలా మందికి తెలియదు. చిన్నతనం నుండి తల్లిదండ్రులు పిల్లల సమస్యా పరిష్కార శక్తిని వృద్ధి చెయ్యడానికి కృషి చెయ్యాలి.

విజయంపరంపరలను సాధించేవారు తమ వృత్తికి ఇచ్చిన ప్రాధాన్యతను కుటుంబానికి ఇవ్వరు. కుటుంబ సభ్యులతో గడిపే సమయం క్రమక్రమంగా తగ్గిపోతుంది. కుటుంబాన్ని అశ్రద్ధ చేస్తున్నామనే అపరాధభావం విజయం ద్వారా లభించే సంతోషాన్ని సంతృప్తిని తగ్గిస్తుంది. వృత్తిలో ఎదురయిన సమస్యల ప్రభావం ఇంటిలోని ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది. పర్యవసానంగా కోపతాపాలు ప్రదర్శించి కుటుంబ వాతావరణాన్ని కలుషితం చేసుకొంటారు. అనేకులు మానసిక ఒత్తిడులను తగ్గించుకోవడానికి మత్తుమందులకు, మత్తుపానీయాలకు దాసులౌతారు. పర్యవసానంగా కుటుంబంలో కలతలు ఏర్పడతాయి. విజయాన్ని పోటీతో మిళితం చెయ్యడం మూలంగా, తమ వ్యక్తిత్వ లోపాలను సమర్థించుకొంటారు. వాటిని సరిదిద్దుకోవడానికి ప్రయత్నించరు.

◆



*అవసరానికి మించి ఒక్కమాట కూడా అదనంగా మాట్లాడకండి*

# స్కాలర్‌షిప్‌ల పంపిణీ



భీమవరం ఎ.యస్.ఆర్.నగర్‌లో గల అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో ప్రతిభావంతులైన 181 మంది విద్యార్థినీవిద్యార్థులకు రూ. 9.58 లక్షల ఉపకారవేతనం అందజేశారు. శ్రీగాదిరాజు సుబ్బరాజు అధ్యక్షతన ముఖ్యఅతిథులు పార్లమెంట్ సభ్యులు డా॥ గోకరాజు గంగరాజు, భీమవరం శాసనసభ్యులు శ్రీ పులవర్తి రామాంజనేయులు , ఉండి శాసనసభ్యులు శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు, భీమవరం మున్సిపల్ ఛైర్మన్ శ్రీ కొటికలపూడి గోవిందరావు స్కాలర్‌షిప్ అందించారు. ముఖ్య అతిథి శ్రీ గంగరాజు మాట్లాడుతూ సమితి ఇంతపెద్దమొత్తంలో ఉపకారవేతనాలు ఇవ్వడం అభినందనీయమని, విద్యార్థులు కూడా కష్టపడి చదివి, పైకి వచ్చి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. సమితి అధ్యక్షులు శ్రీ గాదిరాజు సుబ్బరాజు మాట్లాడుతూ సమితి ద్వారా ప్రతిఏటా ప్రతిభావంతులయిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తున్నట్లు. విద్యార్థులు కష్టపడి చదవాలని తద్వారా మంచి ఉద్యోగాలు సంపాదించి ఉన్నతమయిన హోదాలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యదర్శి శ్రీకలిదిండి గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ గత 17 సంవత్సరములుగా ప్రతిభావంతులయిన పేద విద్యార్థులకు ఉపకార వేతనములు కులమత రహితంగా ఇంటర్ మీడియట్‌నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ వరకు దాతల సహకారంతో ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భీమవరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ ముదునూరి సూర్యనారాయణ, సమితి గౌరవాధ్యక్షులు డా॥ అల్లూరి రామకృష్ణంరాజు, ఉపాధ్యక్షులు శ్రీ గొట్టుముక్కల భీమరాజు, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఆదిత్య కృష్ణంరాజు తదితర పురప్రముఖులు పాల్గొన్నారు. ◆

# బి.సి.సి.ఐ ఉపాధ్యక్షునికి సన్మానం



శ్రీ మన్మథనామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా భీమవరం ఎ.యస్.ఆర్.నగర్‌లో గల అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థాన ఆస్థాన వేదపండితులు బ్రహ్మశ్రీ యావని వేంకటరామచంద్ర సోమయాజి పంచాంగం పఠించారు. బి.సి.సి.ఐ. ఉపాధ్యక్షులుగా ఎన్నికయిన నరసాపురం పార్లమెంటు సభ్యులు డా॥ గోకరాజు గంగరాజును శ్రీ అల్లూరి సీతారామరాజు సేవాసమితి ఘనంగా సన్మానించింది. సేవా సమితితోపాటు భీమవరం కాస్మోపాలిటన్ కల్చరల్ క్లబ్, యూత్‌క్లబ్, డి.యన్.ఆర్.కళాశాల పాలకవర్గం డెల్టా పేపరుమిల్స్, మహదేవపట్టణం, కలవపూడి, శృంగవృక్షం, పాలకోడేరు, గొరగనమూడి మోగల్లు, పాలకోడేరు తదితర గ్రామాల ప్రజలు శ్రీ గంగరాను సన్మానించారు. కార్యక్రమానికి సమితి అధ్యక్షులు శ్రీగాదిరాజు సుబ్బరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకమయిన బి.సి.సి.ఐ. (భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు) ఉపాధ్యక్ష పదవి గంగరాజుకు లభించడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఈ సన్మాన కార్యక్రమములో పలువురు క్షత్రియ ప్రముఖులు పాల్గొన్నారు. ◆

# వసుధ ఫౌండేషన్

వసుధ ఫౌండేషన్ హైదరాబాద్ సేవా కార్యక్రమం డా॥ పి.వి.జి.రాజు కళ్యాణమండపం, విజయనగరంలో ఏప్రిల్ 4వ తేదీ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా కేంద్ర పౌర విమానయానమంత్రి శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు హాజరుకాగా, క్షత్రియ పరిషత్ విజయనగరం అధ్యక్షులు శ్రీ పి.వి.నరసింహరాజు, ఛైర్మన్ వసుధ ఫౌండేషన్, శ్రీ మంతెన వెంకటరామరాజు, మాజీ మంత్రి శ్రీ పెనుమత్స సాంబశివరాజు, వైస్ ఛాన్సలర్, ఆంధ్ర విశ్వ కళాపరిషత్ శ్రీ జి.ఎస్.ఎన్.రాజు, సెక్రటరీ, క్షత్రియపరిషత్, విజయనగరం శ్రీ జి. రామరాజు తదితరులు పాల్గొన్నారు. నర్తనశాల నృత్య కళాశాల విద్యార్థుల స్వాగత నృత్యంతో సభ ప్రారంభమైంది.






శ్రీ మంతెన వెంకటరామరాజు జ్యోతి వెలిగించారు. స్వర్గీయ పి.వి.జి. రాజు చిత్రపటానికి శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు పూలమాల వేసి నివాళు లర్పించారు. ప్రేమ సమాజం (విజయనగరం), చెవిటి, మూగ, స్కూల్ (విజయనగరం), నేత్ర విద్యాలయ, లెవెల్ షిఫ్స్ అక్షయ పాత్ర ఫౌండేషన్, యింకొంత మందికి ఒక్కొక్కరికి రూ. 1,00,000 (లక్ష రూపాయలు) చొప్పున శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు చెక్కులు అందచేశారు. సరస్వతి విద్యాపీఠ్ విజయనగరంలో 7 సంస్థలకు, తూర్పు గోదావరి జిల్లాలో 4 సంస్థలకు ఆర్థిక సహాయం అందించారు. అంతేగాక విజయ నగరంలోని కళాకారులను సత్కరించారు. మూడు ఎలక్ట్రానిక్ వాటర్ ఫిల్టర్స్ వివిధ స్కూల్‌కు అందించారు. 150 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ సేవా కార్యక్రమానికి మొత్తం ముప్పై లక్షల రూపాయలు సమకూర్చారు. శ్రీ నెల్లూరి శ్యామలారావు, శ్రీజి. కృష్ణంరాజును ఈ సందర్భంగా సత్కరించారు. శ్రీ పూసపాటి అశోక్‌గజపతిరాజును, శ్రీ మంతెన వెంకటరామరాజు శాలువాతో సత్కరించారు. శ్రీ మంతెన వెంకటరామరాజును క్షత్రియ పరిషత్ విజయనగరం శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసారు. శ్రీ జి. రామరాజు వందన సమర్పణ చేశారు. ◆



అవివేకి హృదయం అతని నోటిలో ఉంటే,వివేకి నోరు అతని హృదయంలో ఉంటుంది.

# భీమవరంలో వేసవి శిక్షణ శిబిరం

**వే**సవి సెలవుల సందర్భంగా 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థినీ విద్యార్థులకు వివిధ కళలయందు ఆసక్తి కలిగించి, వారిలోని నైపుణ్యాన్ని పెంపొందించుటకు భీమవరం, ఎఎస్ఆర్ నగర్‌లోని శ్రీ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం వేసవి శిక్షణా తరగతులు ప్రారంభించింది.

ఏప్రిల్ 26వ తేదీ ఈ శిక్షణా తరగతులు ప్రారంభమైనాయి. 40 రోజులపాటు నిర్వహిస్తారు. శిక్షణాకాలం అనంతరం విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ఇస్తారు. విద్యార్థినీ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ శిబిరంలో యోగా – శ్రీ కునాధరాజు వెంకట మార్రాజు, శ్రీ జి. సూర్యారావు, కరాటే – శ్రీ నల్లం నాగేశ్వరరావు, నృత్యము – శ్రీమతి కె. వరలక్ష్మి, సంగీతం – శ్రీ కె. చిన్మయాచార్యులు, భగవద్గీత – ఇస్కాన్, డ్రాయింగ్ – శ్రీ కె. అమర్‌చౌదరి, చెస్ – శ్రీ మాదాసు కిషోర్ శిక్షణ ఇస్తారని, శ్రీ గాదిరాజు సుబ్బరాజు, అధ్యక్షుడు, శ్రీ కలిదిండి గోపాలకృష్ణంరాజు, కార్యదర్శి తెలిపారు. ◆

# విశాఖలో పి.వి.జి.రాజు జయంతి



**అ**లనాటి విజయనగర సామ్రాజ్యాధీశుల స్వచ్ఛ పరిపాలన అపార దాతృత్వ సంపదలకు ఆఖరి వ్యక్తి వదాన్యులు, విద్యాదాత పూసపాటి విజయరామ గజపతి రాజు జన్మదినం సందర్భంగా విశాఖపట్నం బీచ్‌రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి విశాఖపట్నం క్షత్రియ అసోసియేషన్ ఘనంగా నివాళులు అర్పించింది. సి హెచ్. వెంకటపతిరాజు (అధ్యక్షులు), కె. విజయ్ కుమార్ రాజు (ఇన్‌ఛార్జ్ కార్యదర్శి), కె. సుబ్బరాజు (డైరెక్టరు), పి. విష్ణు కుమార్ రాజు (ఎమ్మెల్యే) తదితర క్షత్రియ ప్రముఖులు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన స్మరించుకొని ఆయన సేవలను మననం చేసుకున్నారు. ◆

## విజ్ఞప్తి

మనకోసం, మనం నడుపుతున్న మాసపత్రిక **"క్షత్రియప్రభ"**ను పరిచయం చేయవలసిన అవసరం లేదు. క్షత్రియ సామాజిక వర్గ కరదీపిక **'క్షత్రియప్రభ'.** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక మొదలైన దక్షిణ రాష్ట్రాలలోని క్షత్రియ వర్గ కార్యక్రమాలను వివరించే ప్రసార సాధనం. విద్యా, ఆరోగ్య, వ్యవసాయ, మహిళ, యువత తదితర రంగాలకు సంబంధించిన సమగ్ర విషయ సముచ్ఛయం ఈ మాసపత్రిక. మాసపత్రిక సామాజిక వర్గ ప్రముఖుల ప్రశంసలందుకోవడమేగాక, వ్యవసాయ, వాణిజ్య, కుటుంబాలు, వృత్తిదారులు, ఉద్యోగులు, విద్యార్థులు, విద్యావేత్తలు, నిర్మాణ రంగ నిపుణులు, గృహిణులు, కాంట్రాక్టర్లు... ఒకరేమిటి? వివిధ రంగాలను ఆకర్షించి మన్ననలందుకుంటున్న మాసపత్రిక మనది. **'క్షత్రియప్రభ'** ఈ సంవత్సరం సర్క్యులేషన్ 5వేల ప్రతులకు చేరుకుంటుందని అంచనా. కేవలం ముద్రణకే పరిమితం కాకుండా 'వెబ్‌సైట్'లో కూడా దర్శనమిస్తుంది. *(www.kshatriyas.org)* దేశ విదేశాలలోని పలువురు ఆన్‌లైన్‌లో మాసపత్రికను చదివి ఆనందిస్తున్నారు. వ్యాపార, వాణిజ్య వేత్తలు మాస పత్రిక ద్వారా తమ వ్యాపార లావాదేవీలు మరింత వృద్ధి చేసుకునే చక్కని అవకాశం ఉంది. మీ వాణిజ్య ప్రకటనలు వ్యాపారాభివృద్ధికి తోడ్పడతాయి. అసంఖ్యాక పాఠకులకు రెండు మార్గాల్లో (పత్రిక, వెబ్‌సైట్) మీ సమాచారం చేరువవుతుంది. మీరు ప్రకటనకు చెల్లించే విలువకు మించి లాభార్జనకు సదవకాశం. మన పత్రికలో ప్రకటనలు ఇచ్చి మీరు అభివృద్ధి చెంది, పత్రికను మరింత అభివృద్ధి చెయ్యాలని విజ్ఞప్తి.

**ప్రకటన రేట్లు**

1. వెనుక (చివరి పేజి) పూర్తి రూ. 10,000
2. రెండు, చివరి పేజిలోపల పూర్తి రూ. 7500

***మీ సహాయం అందించి పత్రికను విస్తరించండి. పత్రిక ద్వారా మీరు లబ్ధిపొందండి. రండి చేయి, చేయి కలపండి. ప్రకటనలివ్వండి.***

## పాఠకులకు ఒక మాట

క్షత్రియప్రభ, సామాజిక మాసపత్రిక వేగంగా ఉత్సాహంగా వడి వడి అడుగులతో ఉరకలు వేస్తూ సాగుతున్నది. పాఠకుల అభిమానంతో పాటు చందాదారులు, ప్రతుల సంఖ్య గణనీయంగా పెరగడం ఆనందం కలిగిస్తున్నది. ఈ మాసపత్రిక మూస నుంచి బయటపడి ఆలోచన రేకెత్తించేవి. ఆసక్తి కలిగించేవి, చదివించేవి.. అనేక అంశాలను అందిస్తున్నది. అయితే రచనల విషయంలో పాఠకులు, సామాజిక వర్గీయుల నుంచి ఆశించిన మేరకు రచనలు అందడం లేదు. ఈ మాసపత్రిక మీ మనసుకు నచ్చే విధంగా ప్రచురించాలన్నదే మా ఆశయం. మేధను మధించాలి. కొత్తరచనలు అందించాలి. మరెంతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నది మా ఆశయం. మరిన్ని ఆసక్తికర అంశాలతో మొదలవుతున్న శీర్షికలకు మీరు కలం కదిపి రచనలు అందించాలి. పత్రిక మరింత శోభాయమానంగా విరాజిల్లాలంటే విషయ పరిజ్ఞానం రచనా పటిమ ఉన్న వ్యక్తులు తమ ఆలోచనలకు రాత రూపం ఇవ్వాలి. ఔత్సాహిక రచయిత్రులు, రచయితలు, కవయిత్రిలు, కవులు, వ్యాసకర్తలు మరింత సంఖ్యలో ముందుకు రావాలి. రచనల నాణ్యత, వీలుని బట్టి ఎంపిక చేసిన రచనలను "క్షత్రియప్రభ"లో ప్రచురిస్తాం. మనకోసం మనమే రాయాలి. మన కార్యకలాపాలకు ప్రాచుర్యం కల్పించడమే పత్రిక నిర్వహణ ప్రాథమిక ఉద్దేశం. కాలం చెల్లిన వార్తలు, వార్తా పత్రికల క్లిప్పింగ్‌లు ప్రచురణకు అంగీకరించబడవు. రచనలను ప్రచురణకు ఎంపిక చేసే నిర్ణయం పత్రిక సంపాదకవర్గానిదే!.క్షత్రియ సేవా సంఘాలు, సేవా సమితులు, ఇతర అనుబంధ సంస్థలు, రచనలు, వార్తలు, ఫోటోలు, ప్రతి నెలా 25వ తేదీలోగా 'క్షత్రియప్రభ' కార్యాలయానికి చేరేలా పోస్ట్‌లోపంపాలి, ఈమెయిల్ ద్వారా రచనలు, వార్తలు, ఫోటోలు ప్రతి నెలా 28వ తేదీ నాటికి కార్యాలయానికి చేరాలి. 'క్షత్రియప్రభ' ముద్రణ ప్రతి నెలా 1వ తేదీకల్లా సిద్ధమవుతుంది ఆలస్యం అయిన వార్తలు ప్రచురణకు సాధ్యం కాకపోవచ్చునని గమనించగలరు.


చిరునామా. **క్షత్రియప్రభ**

ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘమ్స్, క్షత్రియ టవర్స్, బ్లాక్ నెం. 2, ఫ్లాట్. 103, 2-1-284, నల్లకుంట, హైదరాబాద్ - 500044

ఫోన్ : 040-2335 5244 E-mail: kshatriyaprabha@gmail.com




*RNI. No. APTEL 2008/26479*

PRINTED MATTER

**క్షత్రియప్రభ**

ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘమ్స్
క్షత్రియ టవర్స్, బ్లాక్ నెం. 2, ఫ్లాట్. 103,
2-1-284, నల్లకుంట, హైదరాబాద్ - 500044
ఫోన్: 040 - 2335 5244 E-mail: kshatriyaprabha@gmail.com

Printed & Published by : P. Raghava Raju, on behalf of Federation of Kshatriya Seva Sanghams
Printed at Surya Graphics, 1-1-283/C/1, Municipal Market, Bapu Nagar, Chikkadpally, Hyderabad - 500 020
Published at FKSS, 103, Kshatriya Towers, Block II, 2-1-284, Nallakunta, Hyderabad - 500 044. Editor : P. Raghava Raju